# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

సోమవారం | 26 | ఫిబ్రవరి | 2024 | పేజీలు: 6


## నీళ్ళు లేక పొట్ట దశలో ఎండిన వరి పొలాలు



### రైతుకంట కన్నీళ్లు

మరోమారు నీటిని విడుదల చేయాలంటూ వేడుకోలు

2





### "అమృత్ భారత్ స్టేషన్"పథకంకు ఎంపికైన

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్

**తెలంగాణలో 15 అమృత్ భారత్ స్టేషన్లు**

**రూ.230 కోట్లతో అభివృద్ధి పనులు**

**ఈ నెల 26న శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోదీ**

**మారనున్న రైల్వేస్టేషన్ల రూపరేఖలు**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, ( ప్రజా జ్యోతి ): రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో అధునాతన సౌకర్యాల కల్పన ధ్యేయంగా ప్రారంభించిన "అమృత్ భారత్ స్టేషన్" కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంపికయ్యింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో ఎంపిక గాక అందులో మిర్యాలగూడ ఒకటి. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే స్టేషన్ లు, మార్గాల అభివృద్ధికోసం కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. ఈ పథకం కింద ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 26న తెలంగాణలో పలు రైల్వే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రాష్ట్రంలో రూ.230 కోట్లకు పైగా నిధులతో 15 అమృత్ భారత్ స్టేషన్లు, రూ.169 కోట్లకుపైగా నిధులతో 17 రైల్ ఫ్లైఓవర్ లు,అండర్ పాస్ లను నిర్మించనున్నారు. రూ. 221.18 కోట్లతో పూర్తిచేసిన మరో 32 రైల్ ఫ్లై ఓవర్ లు,రైల్

..మిగతా 2లో

# అంగట్లో అసైన్డ్ భూములు

**మొదట కొన్న వ్యక్తికి మోసం.**

**రేటు ఎక్కువ రావడంతో మరో వ్యక్తికి బేరం.**

**ఫిర్యాదుపై స్పందించని రెవెన్యూ అధికారులు...**

చింతపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ) చింతపల్లి మండలంలోని అసైన్డ్ భూములు సైతం వదలడం లేదు. అధికారుల అండదండలతోనే అసైన్డ్ పట్టా భూములు అమ్మకాలు జరుగుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే మండల రెవెన్యూ అధికారులపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే చింతపల్లి మండలం తీర్మాలపురం గ్రామంలో అసైన్డ్ భూములు అమ్మకాలు పెట్టారు కొందరు. సర్వే నంబర్ 11లో మొత్తం 10 మంది రైతులకు సంబంధించిన 20 ఎకరాలకు పైగా అసైన్డ్ పట్టా భూమి ఉంది. దీంట్లో చెట్టిపల్లి పెద్ద నర్సింహకు 3 ఎకరాల భూమి ఉంది. అయితే నర్సింహ కూతురు కొడుకును దత్తగా తీసుకొని పెంచాడు. అయితే కొన్నేళ్ళ తర్వాత చెట్టిపల్లి పెద్ద నర్సింహ మృతి చెందడంతో అట్టి భూమి ముదిగొండ రాజధాస్ పై మార్పిడి జరిగింది. దీంతో ముదిగొండ రాజధాస్ అట్టి లావన పట్టా భూమిని గత రెండు సంవత్సరాల క్రితం పిఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన మద్దిమడుగు సుందరయ్య కి 12 లక్షలకు బాండ్ పేపర్ మీద అగ్రిమెంట్ చేసుకొని అమ్ముకున్నారు. 10 లక్షలు చెల్లించిన సుందరయ్య మిగిలిన రెండు లక్షలు పాసు



బుక్కులు ఇచ్చేటప్పుడు చెల్లిస్తామని ఒప్పందం కుదిరింది. అయితే అమ్మిన వ్యక్తి రాజధాస్ భూమి పాసు బుక్కులు ఇవ్వకపోగా రేటు ఎక్కువ రావడంతో చింతపల్లి మండలం వర్కల గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఇట్టి 3 ఎకరాల లావణ్య పట్టా భూమిని 18 లక్షలకు బండ్ పేపర్ మీద అగ్రిమెంట్ చేసుకొని అమ్ముకున్నాడని కొందరు రైతులు గత నెలలో ఎమ్మార్వో కి పిర్యాదు చేశారు. పిర్యాదు పై ఫీల్డ్ ఇంక్వేరి కి వచ్చి ఆర్.ఐ యాదయ్య ఎలాంటి రిపోర్టు ఇవ్వకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మొదటి సరిగా కొన్న అక్కంపల్లి గ్రామీని చెందిన మద్దిమడుగు సుందర్ తన ప్లాట్ ని అమ్మి మరి కొనుగోలు చేశారు. కానీ అతనికి తెలువకుండానే వేరొక్కరికి అమ్మడితో ఆత్మహత్యనే నాకు దిక్కు అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందిస్తారా లేదా ఎదురు చూడాల్సిందే.

# ప్రెస్‌అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

**హర్షం వ్యక్తం చేసిన టీయూడబ్ల్యూజే యాదాద్రి జిల్లా కమిటీ**

చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి ..మిగతా 2లో



# బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు వదిలిన అధికారులు

అడ్డగూడూర్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాలు మేరకు ఆదివారం బిక్కేరు వాగులోకి గోదావరి జలాలను ఆదివారం అదికారులు వదిలారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరువుతో రైతుల కష్టాలు చూసిన అప్పుడు ఉన్న రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మందుల సామేలు తన స్వంత ఖర్చుతో బిక్కేరు వాగుకు ఉన్న కాల్వను శుభ్రం చేయించి నీళ్లు వదలాలి అని కృషి చేసారు కానీ అప్పుడు ఉన్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మంత్రి జగదీష్ రెడ్డి లను రైతులు కలసి బిక్కేరు కు నీళ్ళు వదలాలని విన్నవించారు వారు వాగులోకి నీళ్ళు వదలరు ఆ రూలు ఎక్కడ లేదు ప్రగతి నగర్ నుండి ఉన్నా కాలువ ట్రేలేండ్ కాలువ అది ఎక్కడన్న కాలువలో ప్రమాదాలు జరిగినప్పుడు కాలువలో నీటి ప్రవాహం తగ్గించడానికి ఏర్పాటు చేసిన ట్రేలెండ్ కాలువ అని రైతులకు చెప్పారు రైతులు పలు ప్రాంతాల్లో వాగులోకి వదుతున్న నీరు ను చూసి గత పాలకులపై విరక్తి చెంది ఇప్పుడు



గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేలు ను అత్యధిక మెజారిటీ తో గెలిపించారు తను గెలిచి నంకా

..మిగతా 2లో

## “అమృత్ భారత్ స్టేషన్”పథకంకు ఎంపికైన మిర్యాలగూడ రైల్వే స్టేషన్

మొదటి పేజీ తరువాయి...

అండర్ పాస్‌లను జాతికి అంకితం చేయనున్నారు. తెలంగాణలో 40 రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని భావించిన రైల్వేశాఖ మొత్తం రూ.2,245 కోట్ల నిధులను కేటాయించింది. 2023 ఆగస్టులో 21 అమృత్ భారత్ స్టేషన్లలో రూ. 894 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో 15 అమృత్ భారత్ స్టేషన్లలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి కేంద్ర సహకరిస్తుండటం తో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారనున్నాయి. అధునాతన సౌకర్యాలు, ప్లాట్ ఫామ్ లు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్ల కల్పన, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. నిరంతర పోలీసుల,నిఘా నేత్రాల పర్యవేక్షణ తో రక్షణ చర్యలు చేపట్టనున్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చెంది అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు వదిలిన అధికారులు

మొదటి పేజీ తరువాయి...

మందుల సామేలు ఏనూతలరిజర్వాయర్ నుండి నీరు విడుదల చేస్తున్న క్రమంలో అడ్డగూడూరు సీనియర్ నాయకులు వల్లంభట్ల రవిందర్ రావు బిక్కేరు వాగులోకి నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి మేరకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అధికారులను అదేశించారు ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఆదివారం ప్రగతినగర్ శ్రీరామ సాగర్ కాల్వనుండి బిక్కేరు వాగుకుగల ట్రేలెండ్ కాల్వకు నీరును అదికారులు విడుదల చేసారు బిక్కేరు వాగులో బోర్లు గాలి పడుతూ ఆగిపోస్తున్న తరుణంలో నీళ్ళు విడుదలపై రైతులు ఏటిటోర్లు వట్టిపోకుండా భూగర్భజలాలు పెరుగుతాయని ఎమ్మెల్యే సామేలు కృషితో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈనీటితో బిక్కేరు పరివాహక ప్రాంతాలైన అనంతారం ఈటూరు మాచిరెడ్డిపల్లి వర్ధమానుకోట పేరబోయినగూడెం కోటమర్తి ధర్మారం లక్ష్మీదేవికాల్వ గ్రామాలరైతుల బోర్లు ఎండిపోకుండా ఏటిబోర్లు రిచార్జీ అయి పొలాలు ఎండిపోకుండా ఉంటాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### బిజెపి ఎస్టీ సెల్

## రాష్ట్ర కార్యదర్శిగా భూక్య శ్రీనివాస్



రాజాపేట, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) రాజాపేటకు చెందిన భూక్య శ్రీనివాస్ బిజెపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. అదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయ సెక్రటరీ బి. ఉమాశంకర్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం భూక్య శ్రీనివాస్ ను బిజెపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో తనకిచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన ఎంపికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# మా భూములు మాకివ్వాలి కుర్రారం రైతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



రాజాపేట ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని కుర్రారం గ్రామం లో అనాదిగా తాము సాగు చేసుకోని జీవనోపాధి పొందిన భూములను కొంతమంది భూమాపియా బ్రోకర్లు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా ఆంధ్ర భూమాపాయలకు కట్టబెట్టి లాక్కొనిన మా భూములను మాకు ఇప్పియ్యమంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ కురారం రెవిన్యూ గ్రామంలోని నిరుపేద రైతులు ఆందోళనకు దిగారు. రాజాపేట మండల పరిధిలోని కుర్రారం రెవిన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 85, 86, 87 ,88, 89, 90 ,92,100,101,102,149, సర్వేనెంబర్లలోని భూములను. అదేవిధంగా జాల రెవెన్యూ పరిధిలోని 131,132,133,134,139, 140,141,142,143, 144,146 సర్వేనెంబర్ భూములను 1947కు పూర్వము రాజాపేట సంస్థానాధీసురాలైన రాణి వెంకట జానకమ్మ గారి దగ్గర రావుల బీరప్ప . పంతం భూమయ్య,పెంట రామయ్య పెంట బసవయ్య, శ్రీరాముల ముత్తయ్య, దండు బాలయ్య, ఎర్రగుంట మల్లయ్యలు కొనుగోలు చేసినారు, అట్టి భూమిని ఆనాటి నుండీ.రెవిన్యూ అధికారులు 1947 సంవత్సరం నుండి 1970 వరకు పహానిలలో నమోదు చేసినాడు వారి పేర్లను తర్వాత వచ్చిన గ్రామ రెవెన్యూ అధికారులు 1971 నుండి 1989 వరకు పహనీలలో పేరులు నమోదు చేయకుండా.పలస ప్లేస్ గుర్తు నమోదు చేసినారు .1989 సంవత్సరంలో జాల గ్రామానికి చెందిన గుంటి వనవాస్ రెడ్డి రెవెన్యూ అధికారి బాధ్యతలు చేపట్టి. అతను అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎవరైతే పట్టాదారులు ఉన్నారో వారు మరణిస్తే చట్ట ప్రకారంగా వారి వారసుల పేర్ల మీద పౌతి మార్పిడి చేసిన తర్వాత వారి వారసుల పేర్ల ను నమోదు చేయకుండా అక్రమంగా తనకు నచ్చిన వారి పేర్లను పహానిలలో నమోదు చేసి తనకు ఇష్టం వచ్చినట్లు పహానిలలో నమోదు చేపించి 1994, అప్పటి రాజపేట తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించి మజారుద్దీన్ అనే అధికారులతో కుమ్మక్కయి మా తతా, తండ్రుల పై ఉన్న సర్వే నెంబర్ భూములను ఎలాంటి పంచోటు. హద్దులు నిర్ణయం చేయకుండా వారికి ప్రొసీడింగు,మరియు 13బి సర్టిఫికెట్ కాని.లెక 38 ఇ సర్టిఫికెట్ లెకుండా,పాసుబుక్కులు జారీ చేపించి .వారికి మీ భూములు ఎవరికి ఎక్కడ ఉన్న వో తెలియదు అని వారికి మాయ మాటలు చెప్పి ఇట్టి భూమిని నేను చెప్పిన వారికి ఇవ్వమని బలవంతం చేసి అక్రమంగా కొంతమంది బ్రోకర్లై ఆంధ్ర భూమాఫ్యాలకు స్థానిక స్థానిక బ్రోకర్లతో కట్టబెట్టినాడు . అట్టి భూములను రి సర్వే చేసి మా భూములు మాకు ఇవ్వమని అధికారులను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో రాజపేట తహశీల్దార్ కార్యాలయం ముందు మేము తేదీ .18/04/2022 రోజు 45 రోజులు నిరాహార దీక్ష చేయడంతో అప్పటి అధికారి అయిన రాజపేట తాసిల్దార్ గిరిధర్ గారు రెవిన్యూ రికార్డులలో తప్పిదము జరిగింది వాస్తవమేనని 10 సంవత్సరాల కు పై బడి పహానిలలో వ్రాయాలేదని ఖాళీ గా పెట్టీ నారని. తప్పిదం జరిగింది వాస్తవమేనని మేమొ ఇవ్వడం జరిగింది .అ మెమొ ఆధారంతో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ ఆందోళన చేపడతామని రైతులు అధికారులను హెచ్చరించారు.



## జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా శ్రీరాం తాతయ్యను ఎంపిక చేయడం పట్ల హర్షం: నల్లపాటి శ్రీనివాస్

మునగాల ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి): రానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ శాసన సభ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరాం తాతయ్య ను ప్రకటించడం పట్ల ప్రముఖ వ్యాపారవేత్త నల్లపాటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లపాటి యువసేన సభ్యులు అక్కినపల్లి రవి, కాసర్ల సీతయ్య,గుండు నాగేశ్వరరావు,శేట్టి గిరి, బెజవాడ గోవర్ధన్,సోమపంగు గోపి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# నీళ్ళు లేక పొట్ట దశలో ఎండిన వరి పొలాలు.. రైతుకంట కన్నీళ్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, ( ప్రజా జ్యోతి ): ఆరుగాలం శ్రమించిన అన్నదాత పై ప్రకృతి పగ బూనినట్లుంది ప్రస్తుత పరిస్థితి.... వర్షాలు లేక జలాశయాల్లో నీరెండి పోయింది.... భూగర్భ జలాలు అడుగంటిపోయి.. బోరుబావులు వట్టి పోయి దర్శనమిస్తున్నాయి... పంట చేతికి అందవొచ్చే సమయంలో... నీరందుక పొట్ట దశలోకి వచ్చిన వరి పంట కళ్ళముందే ఎండిపోతుంటే... దిక్కుతోచని స్థితిలో అన్నదాత కన్నీళ్లు పెట్టుకుంటున్న దుస్థితి మిర్యాలగూడ మండలంలోని ఆయకట్టు చివరి భూముల్లో నెలకొంది.... మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన రైతులు మూసి నది శివారు ఆయకట్టు లో సుమారు 200ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉంది. కాగా సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు మేడబోయిన సైదులు, శ్రీను, ఉగ్గిడి అంజయ్య, పరికెర లాజర్, కోటేష్, ఉపేందర్,వేణు, దామ ఎల్లయ్య లు ఎండిపోయిన పంటలను చూపుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టుకు నీటి విడుదల లేకపోవడంతో, కాలువల ద్వారా నీరు అందే పరిస్థితి లేదు. కుంటలు చెరువులు మూసీ నదిలో సైతం నీటి నిలువలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులు కూడా ఒట్టిపోయే పరిస్థితి నెలకొందని, మరికొద్ది రోజులైతే చేతికి అంది వచ్చే పంట కళ్ళ ముందే ఎండిపోతుందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పంటలను కాపాడేందుకు అధికారులు, పాలకులు చొరవ చూపి మరో విడత ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

# ప్రెస్అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

కరుణాకర్ ,ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు భువనగిరి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్ లు ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అకాడమీ తొలి చైర్మన్ గా ఎంతో సమర్థవంతంగా తన విద్యుత్ ధర్మాన్ని నెరవేర్చారని ,తిరిగి తెలంగాణ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకం కావడం పట్ల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కానుందాన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల అనుభవం గల శ్రీనివాస్ రెడ్డి నియామకంతో సీనియార్టీకి గౌరవం దక్కిందన్నారు. సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమించబడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవాడు కావడం జిల్లా జర్నలిస్టులకు ఎంతగానో గర్వకారణం అన్నారు.

# 1985-86 & 1986-87 బ్యాచ్‌ల
# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**39,38 ఏళ్లకు బాల్యమిత్రులు పాఠశాలల్లో కలుసుకున్న వేళ**
**బాల్యమిత్రులతో కలిసి నాటి మధుర అనుభవాలు నెమరువేసుకుంటూ ..**

నిడమనూరు,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):1985-86%డ%1986-87 బ్యాచ్ లు(39%డ%38) ఏండ్ల తరువాత బాల్యమిత్రులు మళ్లీ ఎర్రబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రెండు బ్యాచ్ ల విద్యార్థులు ఒకే చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవాలతో మునిగి పోయారు.ఆదివారం నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1985-86%డ%1986-87 బ్యాచ్ విద్యార్థులు రెండు సంవత్సరాల్లో పదోతరగతి చదివిన 39మంది%డ%38 మంది విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, నిర్వాహకులు నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి ,మీసాల శ్రీనివాస్,సామాల వెంకటేశ్వర్లు,సిరిగిరి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు .విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మూర్తి, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు జూలకంటి కోటి రెడ్డి, గణిత శాస్త్రం ఉపాధ్యాయుడు జవ్వాజి వెంకటేశ్వర్లు, భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు శోభా రాణి,ఇప్పటి ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, సీనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులు పి వెంకటేశ్వర్లు,నిర్మల,పుట్టమధు, సూరేపల్లి నారాయణ,సాంబిరెడ్డి,పి.ఎల్లయ్య, చిత్రం ప్రసాద్, నాగేశ్వరరావు, చీలక ఆదిరెడ్డి ,బొబ్బ లింగారెడ్డి,కంపసాటి శ్రీనివాస్,కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాసులు ,పి.వెంకయ్య, మహేందర్ రెడ్డి, చెవుల నర్సయ్య,అప్పల నర్సయ్య,రామాచారి, శేషాచారి,ఎన్ జానయ్య,ఏ సైదులు,జానకమ్మ,తదితరులు, పాల్గొన్నారు.

# వర్తక వాణిజరంగాల్లో కోదాడను అగ్రస్థానంలో నిలపాలి





**కోదాడ వర్తక సంఘం సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి**
**వ్యాపారంలో నైతిక విలువలు పాటించాలి**
**కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) వర్తక వాణిజ రంగాల్లో కోదాడను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వర్తక సంఘం భవన్ లో కోదాడ వర్తక సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.వర్తక వాణిజ్య రంగాల అభివృద్ధితో కోదాడ అభివృద్ధి సాధిస్తుందన్నారు. వర్తక సంఘం ఆర్థిక పురోగతి సాధించే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు వ్యాపారంలో నైతిక విలువలు పాటించి పేరుపొందాలన్నారు. ఈ సందర్భంగా వర్తక సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికైన మేళ్లచెరువు కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు పూర్ణచంద్రరావు,కోశాధికారి గా కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బండారు వెంకటేశ్వర్లు చల్లా విజయ్ శేఖర్,కందిబండ శ్రీనివాసరావు, చిన్న బ్రహ్మం, వంగవీటి శేఖర్, సురేందర్ కుమార్, జాయింట్ సెక్రటరీ చీదేళ్ల సురేష్, సత్యనారాయణ , దుర్గారావు ఇరుకుల్ల రాధాకృష్ణ ,గాధం శెట్టి సంతోష్,ఉప కోశాధికారిగా మేళ్లచెరువు వెంకన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పట్టణ నాయకులు , వర్తక సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పైడిమర్రి సత్తిబాబు ,పారా సీతయ్య ,యాదా రమేశ్ ,మేకల శ్రీనివాసరావు, ముత్యాల రాయపూడి వెంకటనారాయణ,గాదంశెట్టి శ్రీనివాసరావు,పైడిమర్రి వెంకటనారాయణ,కొత్త వెంకటేశ్వర్లు,సామినేని పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం చేసిన జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) అర్వపల్లి లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ 51000/- రూ నగదు చెల్లించి అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణ మహోత్సవానికి మా వంతుగా స్వామి వారి , దేవాలయం అభివృద్ధికి అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. అదే విధంగా నియోజక వర్గం ప్రజలను ఎల్లప్పుడు చల్లగా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేందర్ రెడ్డి, నాయకులు బైరబోయిన మహారాజ్, రాగి అనిల్, మోరి బిక్షం, వగలగాని సుదర్శన్, తల్లాడ కేదారి, శ్రీనివాస్, గుండగాని రాము, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా వీడ్కోలు పార్టీ

**చిలుకూరు గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో**
**తల్లిదండ్రుల పాద సేవ చేస్తున్న పదవ తరగతి విద్యార్థులు**

చిలుకూరు : ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) చిలుకూరు గ్రామ పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు పాదసేవ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్సులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్అకాడమీ చైర్మన్ గా శ్రీనివాసు రెడ్డి నియామకం పట్ల డీజేఎఫ్ జిల్లా కమిటీ హర్షం





తుంగతుర్తి ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. డి జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమించబడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవాడు కావడం జిల్లా జర్నలిస్టులకు ఎంతగానో గర్వకారణం అన్నారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షుడు కే శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల సంస్థాన్ నారాయణపురం మండల పత్రికా విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రెడ్డి పత్రికా రంగంలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నారని, విలేకరుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని నియమించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా రాష్ట్రంలోని పత్రికా విలేకరుల సమస్యలను పరిష్కరిస్తారని విలేకరులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడల ద్వారా శారీరకంగా మానసికంగా ప్రశాంతత కలిగిస్తుంది





### ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ సీ జీ ఎం రాజేష్ కుమార్

నల్లగొండ పిబ్రవరి 25(ప్రజాజ్యోతి): క్రీడలలో పాల్గొనడం బ్యాంకు ఉద్యోగులకు ఎంతో అవసరమని, శారీరకంగా ఫిట్ గా ఉంటేనే మనాసికంగా కూడా ఫిట్ గా ఉండి బ్యాంక్ విధులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించ గలమని ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ సీ జీ ఎం రాజేష్ కుమార్ అన్నారు. శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్గొండ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో పరిపాలన కార్యాలయ స్థాయి క్రీడా వేడుకలు శనివారం ఇండోర్ స్టేడియం లో (షటిల్, టేబుల్ టెన్నిస్, కార్రమ్స్ మరియు చెస్) మరియు మేకల అభినవ్ స్టేడియం లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం బ్యాంకు ఉద్యోగులకు ఎంతో అవసరమని అన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉంటేనే మానసికంగా సైతం ఫిట్ గా ఉండి బ్యాంక్ విధులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించ గలమని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జోన్ డీజీఎం శ్రీ ప్రశాంత్ కుమార్ బరియార్ 5 రీజియన్ ల రీజనల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో 150 మంది పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.

# ప్రభుత్వం 317జీవో సవరణకు కమిటి వేయడం హర్షనీయం

### బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 25, ( ప్రజా జ్యోతి ): సుదూర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి 317 జీవో సవరణ చేసేందుకు కమిటీని ఏర్పాటు చేయటం హర్షనీయమని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరద్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ తీసుకువచ్చిన జీవో 317తో నష్టం వాటిల్లి సుదూర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 317జీవో సవరణ కోసం వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఛైర్మన్ గా, మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు ల అద్వర్యంలో కమిటి వేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారనితెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగుల అభిప్రాయం తీసుకోకుండానే ఏకపక్షంగా తీసుకవచ్చిన జీవో తో ఉద్యోగ,ఉపాద్యాయులు తీవ్ర అవస్థలకు గురై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జరిగాయని, అయినప్పటి ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. దీంతో రెండేళ్ళ నుంచి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 317 జీఓ సనరణ,సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ వెంటనే ఉద్యోగ,ఉపాద్యాయ సంఘాల అభిప్రాయం తీసుకోని సమస్య కు ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని కోరారు. 317 జీవో ద్వారా ఇతర ప్రాంతాలకు ఆకస్మికంగా బదిలీ అయిన వారికి వారి అభిప్రాయం ప్రకారం జిల్లాలు కేటాయించాలని కోరారు. ఉద్యోగ,ఉపాద్యాయులకు రావాల్సిన మూడు డిఏ లను ఉగాది నాటికి ఇవ్వాలని, పీఆర్సీ కమిటి రిపోర్టును వెంటనే తెప్పించి అమలు పరచాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీ,. మక్లా నాయక్, సైదానాయక్, లాలు నాయక్, శ్రీను నాయక్,రమేష్ నాయక్, చీనానాయక్,హరి నాయక్,కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి స్నేతికను ఆశీర్వదించిన సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



నాగారం ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి. నాగారం మండలం ఈటూరు గ్రామ మాజీ సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్ పద్మ దంపతుల మొదటి కుమారుడు కారుపోతుల శ్రావణ్ భాగ్యలక్ష్మి ల కుమార్తె స్నేతిక మొదటి పుట్టినరోజు వేడుకకు తిరుమలగిరి మున్సిపాలిటీలోని బాలాజీ గార్డెన్ లో వేడుకకు ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రంలో జిల్లా నాయకులు ఆకుల బుచ్చిబాబు, ,ఎంపీటీసీ చింతల్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, పసుపులేటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, ఎల్సోజు నరేష్ నాగారం మండల యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య గౌడ్ , వంగూరి దామోదర్, రాంపల్లి సోమయ్య గౌడ్, సోదరులు సుంకరి జనార్ధన్, చిల్లర వెంకన్న, వంగూరి బిక్షం, పవన్ తదితర నాయకులు పాల్గొన్నరు.

# వంశి మృతి బాధాకరం..

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...



చందంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ) చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన బండేటి వంశీ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చిత్రియాల గ్రామంలో ఇటీవల మరణించిన వంశీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వంశీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ చందంపేట మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి,కేతావత్ శంకర్ నాయక్,రమావత్ తులిసిరం, బొడ్డుపల్లి కృష్ణ,సత్యనారాయణ,వాడిత్య బాలు,రవి,శోభన్,సైదులు, అంజి,వెంకటయ్య, తదితరులు ఉన్నారు.




# రాజపేటలో ఘనంగా 1969-70 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం 1969- 70 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. 54 సంవత్సరాల తర్వాత పదవ తరగతి విద్యార్థులు అదే పాఠశాలలో కలిసి ఉదయం సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. చదువుకున్న సమయంలో వివరాలను గుర్తు చేసుకుంటూ గత స్మృతులను నెమ్మరవేసుకున్నారు. విద్య నేర్పిన గురువులు బంధువుల శేషారెడ్డి, రేపల్లి కృష్ణమూర్తి, పుల్లయ్య లను శాలువా ఓలమాల జ్ఞాపకతో సత్కరించి ఆశీర్వాదం పొందారు. 35 మందిలో 34 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. మృతి చెందిన పూర్వ విద్యార్థులు, గురువులకు స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మొదటగా గురువులకు పువ్వులు చదువుకుంటూ ఘన స్వాగతం పలికారు. శ్రీ సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి సంతోషంగా గడుపుకుంటూ అందరూ కలిసి భోజనాలు చేశారు. బల్ల దామోదర్ స్వాగతోపన్యాసం పలకగా, పగడాల గణేష్ పంతులు పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, బిల్ల రాములు, చంద్రమౌళి, సోమసాని సిద్దయ్య, నంగునూరి రాజ, ముక్క సిద్దయ్య, పాసికంటి జయమ్మ, పుట్ట దశరథ, మాశెట్ట కృష్ణమూర్తి ,రేపాక లక్ష్మీనారాయణ, లింగాల బుచ్చయ్య, ఠాగూర్ నర్సింగ్ భాన్సింగ్, బెడిద అమరేశ్వరి, తంగళ్ళపల్లి పాండురంగా చారి,సయ్యద్ ఖాతీజా ఖాతూన్, తత్తరి యాదగిరి, రాపోల్ మోహన్ రెడ్డి,పంపరి సత్యనారాయణ, కానుగంటి రంగమ్మ, చాడ మల్లారెడ్డి,ఆర్ లక్ష్మీకాంతరెడ్డి, ఊట్కూరి రామ నరసయ్య,బల్ల భాగ్యమ్మ, రాపోలు సత్యారెడ్డి, గజ్జల ప్రసన్న,ఏక్కలదేవి జ్ఞానేశ్వర్, రాపోలు మహేందర్ రెడ్డి, మంచాల బాలయ్య, బిర్రు సదానందం, బల్ల దామోదర్, ప్యాటఆగయ్య, రాపోలు రాజిరెడ్డి, లెక్కల మాధవ రెడ్డి, ఎల్లోజు నరసింహాచారి, పగడాల గణేష్ తదితరులున్నారు.వందన సమర్పణ సిద్దయ్య నిర్వహించగా, జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.



# ఫిజికల్ డైరెక్ట్ పోస్టులకు ఎంపిక అయినవారిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

నడిగూడెం ,ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి: గత వారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఉద్యోగాల ఫలితాలలో నడిగూడెం గ్రామానికి చెందిన కలకొండ సృజన్ కుమార్ మరియు శ్యామల దంపతులు ఇద్దరు స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ లకు పిడి ఎంపికైన సందర్భంలో వారిని ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పందిటి నవీన్ కుమార్ మాదిగ, దున్న నాగరాజు, వంశీ. శ్రీధర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే నేతకు అరుదైన గౌరవం..

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి అభినందనలు.. శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాం...



కోదాడ టౌను ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్... జర్నలిస్టుల సమస్యలు తెలిసిన వ్యక్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాస్ రెడ్డి నియమించడం ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయం అని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టిడబ్ల్యూజే 143 నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ లు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ల సమస్య లపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేస్తారని, ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక ఎడిటర్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. జర్నలిస్టుల చిరకాల కలయినటువంటి ఇండ్ల స్థలాల పంపకం ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

# అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు

## సంస్థాన్ నారాయణపురం పోలీస్ ఎస్ఐ జగన్



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ ఎస్సై జె జగన్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ జై జగన్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దేవాలయం ముందు కిరాణం షాపు నిర్వహిస్తూ ఉన్నారని తెలిపారు. అందులో పరిశీలించగా 5000 రూపాయల విలువైన 32 బీరు సీసాలు లభ్యమైనట్లు తెలిపారు. ఈ మద్యం అమ్మకాలను సాగిస్తున్న చిలువేరు చంద్రశేఖర్, చిలువేరు మల్లేష్ లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. అక్రమ మద్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై వివరించారు. అలాగే అక్రమంగా మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తూ అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ హెచ్చరించారు.

# ఘనంగా రాధా రుక్మిణీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



నాంపల్లి,ఫిబ్రవరి,25(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోనీ రాధా రుక్మిణీ వేణుగోపాలస్వామి ఆవరణలో ఆదివారం జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వేణుగోపాల స్వామికి భక్తులు ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు, యాజ్ఞలు, కుంభం నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో భాగంగా రథోత్సవం అంగడి బజార్ నుంచి రచ్చబండ వరకు పెద్దలు, యువకులు, పిల్లలు ఉత్సాహంతో రథోత్సవం లాగారు. అనంతరం డిజే సప్పులతో, మహిళల కోలాటం, ఆటపాటలతో జాతర వేడుకలు భక్తులు, ప్రజలు జరుపుకున్నారు. దేవునికి భక్తులు కట్నం కానుకలు సమర్పించారు.ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి పానగంటి రజనీ వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి, స్థానికులు పున్నం కోటయ్య, పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి,అంజమ్మ, కాసం ప్రవీణ్,గుండమోని సత్తయ్య దంపతులు, వార్డు సభ్యులు, పలువురు పాల్గొని యజ్ఞ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యా సాగర్,సీనియర్ రాష్ట్ర నాయకులు నక్క రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కో ఆప్షన్ సభ్యులు నాంపల్లి హనుమంతు, ప్రజా ప్రతినిధులు ,అధికారులు, భక్తులు, స్థానికులు, వ్యాపారవేత్తలు, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ హెల్త్ యూనియన్

## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్షులు జమాల్ షరీఫ్

యాదాద్రి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని యాదగిరి గుట్టలో ఫిబ్రవరి 27-2-2024 మంగళవారం రోజున పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194,రాష్ట్ర మహా సభ జరిగే సభ స్థలిని పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బి,వెంకటేష్ రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,శ్యామ్ సుందర్ జిల్లా అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ ఫరూఖి, కార్యదర్శి,మల్లికార్జున్ గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ వేణు,భూషణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి 3194,ఆధ్వర్యంలో యాదాద్రి రెడ్ల సంఘం భవన్ లో 27వ తేదీ ఉదయం 9:00గంటలకు నిర్వహించే రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలనీ వారు కోరారు.రాష్ట్ర మహా సభలో హెల్త్ డిపార్ట్మెంట్ లో పని చేసే ఉద్యోగుల సంక్షేమం కోసం,మరియు వారి ఉద్యోగ భద్రత కోసం మరియు ఇతర సంక్షేమం పై మాట్లాడ్డం జరుగుతుంది.కావున ప్రతి ఒక్క ఉద్యోగి హాజరై సభను విజయవంతం చేయాలనీ కోరారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య మహారాజ్



నార్కట్ పల్లి ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్గా నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కల్మకోలను శ్రీనివాస్ రెడ్డిని చాలా సంతోషకరమైన విషయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు% డ% మాజీ ఎంపిటిసి కొమ్ము యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మికొలను పత్రికారంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్నదని, అలాగే అతని నేతృత్వంలో మన తెలంగాణ పత్రిక నిర్వహించడం జరుగుతుందని, ఆయన హయంలోనే జర్నలిస్టులందరికీ మండలాల్లో గాని, జిల్లాలో గాని పనిచేస్తున్న మీడియా మిత్రులకు ఇంటి స్థలాన్ని ఏర్పాటు చేయాలని, పత్రికా ప్రకటనలో తెలిపారు.

# విపక్షమైన స్వాపక్షమైన బిఅరెస్ ప్రజల పక్షమే

## పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిఅరెస్ విజయం ఖాయం

## రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

## ఆరు గ్యారంటీల అన్నిటినీ అమలు చెయ్యాలి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్గా నిలబెట్టిన కేసీఆర్ బిఅరెస్ పార్టీ అని విపక్షమైన స్వాపక్షమైన బిఅరెస్ పార్టీ ప్రజల పక్షమే అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బిఅరెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సమస్యల కోసం పోరాడింది బిఅరెస్ పార్టీ అన్నారు. గతంలో తెలంగాణ విభజన విషయంలో ఇవ్వాల్సిన నిధుల కేటాయింపు కానీ వెనక పడ్డ ప్రాంతలపై కానీ ప్రతి దానిపై కేంద్రం నుండి వచ్చే నిధులకై గాని రావాల్సిన నిధుల గురించి కొట్టడం పొరాడం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అన్నిటినీ వెంటనే అమలు చెయ్యాలి అన్నారు. ఈసారి తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఅరెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో విజయం ఖాయం అన్నారు. అలాగే ఉద్యమ నాయకులు దొడ్డమోని చంద్రం యాదవ్ మృతి బిఅరెస్ పార్టీకి తీరని లోటు అని ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆ కుటుంబనికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ వైస్ ఛైర్మన్ బత్క లింగస్వామి సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఅరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి జిల్లా నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్ బత్తుల శ్రీశైలం గౌడ్ ఎంపీటీసీ జంగయ్య ఆర్ల లింగస్వామి యాదవ్ నోముల ఉపేందర్ రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## ప్రెస్‌అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసు రెడ్డి నియామకం పట్ల మఠంపల్లి అంబేద్కర్ ప్రెస్ క్లబ్ కమిటీ హర్షం

మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మఠంపల్లి అంబేద్కర్ ప్రెస్ క్లబ్ కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల రామయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసు రెడ్డి నియామకం పట్ల టియు డబ్ల్యూజే హర్షం వ్యక్తం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని. నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు అందరికీ న్యాయం చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, శ్రీనివాస చారి, శేషం రాజు,దేవరం రామ్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాసు, కీతారామనాదం, దేవర%శీ% వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, షేక్ నాగుల్ మీరా, జానీ భాష ఇట్టిమల్ల రామకృష్ణ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతా

అనంతగిరి ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షుడు డేగ హనుమంతు అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ ఆదేశాల మేరకు మండల గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినట్లు ఆదివారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని వేళల్లో అండగా ఉంటానని అన్నారు. ఆర్థికపరంగా గాని అనారోగ్యంగా పరంగా గాని ఒకరికి ఒకరు యూనియన్ తరపున ప్రతి ఒక్కరికి సహాయం అందేలాగా చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలో ఉపాధ్యక్షులుగా పద్మ, కార్యదర్శిగా తమలపాకుల విజయ, సహాయ కార్యదర్శిగా గుండు సురేష్ ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల మల్టీపర్పస్ వర్కర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

### క్రీడాకారులు స్నేహపూర్వకంగా పోటీలలో పాల్గొనాలి
### శ్రీ ఆది మహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి



చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ) క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని శ్రీ ఆది మహా విష్ణు దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో ఎన్.పి.ఎల్ ( నాగారం ప్రీమియర్ లీగ్ ) క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీ అది మహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, ఎంపిటిసి సురుగు రాజమ్మ లు ప్రారంభించారు. అనంతరం వరకాంతం జంగారెడ్డి క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను, ఎన్.పి.ఎల్ నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్న ఎన్.పి.ఎల్ నిర్వకులు పులిగిల్ల శ్రీనివాస్ చారి, సిలువేరు రమేష్, పులిగిల్ల రామాచారి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురుగు శ్రీనివాస్ గౌడ్, బింగి బాల్ రాజు, పన్నాల రాజు రెడ్డి, తొర్పునూరి శ్రీశైలం,పందుల శరత్,పులిగిల్ల శ్రీనివాస్ చారి,జూపల్లి రవీందర్,సురుగు మల్లేష్,బింగి రాము, జూపల్లి స్వామి, సాయిని శంకర్, అత్తపురం రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి బహుజన ప్రథమ మహాసభను జయప్రదం చేయాలి

మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి బహుజన మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ పాత బస్టాండ్ పక్కన బహుజన ప్రథమ మొదటి సభ జయప్రదం చేయాలని మంద్ర మల్ల యాదవ్,యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్,బత్తుల వెంకన్న బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు,నారబోయిన వెంకట్ యాదవ్,బుడిగి మల్లేష్ యాదవ్, కంబాలపల్లి శ్రీనివాస్,బానోతు బాబు నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టి,ఎస్సి,బిసి,మైనారిటీ బహుజనలు మహాసభ జయప్రదం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బహుజనలకు అన్యాయం జరుగుతుంది అన్నారు. ఈ దేశంలో రాష్ట్రంలో వర్గ పరిణామాన్ని వర్గ వ్యవస్థను నిర్దేశిస్తున్న కుల వ్యవస్థ కొనసాగుతుందన్నారు. దేశంలో బహుజనను ఐక్యం చేయడం ఎలా అన్నదే కీలకమైన ప్రశ్నగా మారిందన్నారు. మారోజు వీరన్న బహుజన హక్కులకు పోరాడి తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారబోయిన వెంకట్ యాదవ్,బుడిగా మల్లేష్ యాదవ్,కంబాలపల్లి శ్రీనివాస్, బానోతు బాబు నాయక్,సాధానోత్ బిక్షం నాయక్,చంద్రావు నాయక్,తదితరులు పాల్గొన్నారు



## ఓబీసీ మోర్చా అధ్యక్షులు పెద్దపోలు రాజశేఖర్ కు పరామర్శ

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంక్రేణి వెంకటేశ్వరరావు

చివ్వెంల ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):చివ్వెంల మండలం భారతీయ జనతా పార్టీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పెద్దపోలు రాజశేఖర్ తండ్రి పెద్దపోలు చిన్న వెంకయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోవడంతో వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పేరాల లక్ష్మణరావు,జిల్లా నాయకులు ఎండి. అబిద్,తోనకునూరి సంతోష్ కుమార్,బండపల్లి శ్రీనివాస్,కొప్పుల క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న చెరువులను కుంటలను వెంటనే నింపాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

దామరచర్ల,ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి) : తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలను నింపేందుకు ఎడమ కాలుకు నీటి విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం దామరచర్ల మండలం కేంద్రంలో ఉన్న చెరువుల తోపాటు పలు చెరువులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమకాల పరిధిలో మంచినీటి ఎద్దడి ప్రారంభమైంది చెరువులు పూర్తిగా ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి మంచినీటి బోర్లు ఎండిపోయాయని అన్నారు. త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా దూరం నుండి ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీరు కూడా అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. ఇటీవల సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు ప్రాజెక్టుకు ముందు జాగ్రత్తగా నీటి విడుదల చేశారని, నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాలలో చెరువులకు కూడా అదే విధంగా అధికారులు నీరు విడుదల చేసి నింపినట్లైతే ఈ ప్రాంతాలలో భూగర్భ జలాల లభ్యత వలన తిరిగి చేతిపంపులు,బోర్లు ద్వారా త్రాగునీటి ఎద్దడి తొలగే అవకాశం ఉంది. వేసవి ప్రారంభంలోనే ఇంత నీటి కొరత ప్రారంభమైందున నిండు వేసవిలో పరిస్థితి మరింత తీవ్రత ఏర్పడే అవకాశం ఉంది అన్నారు. అదేవిధంగా కొంతమంది రైతులు బోర్లపై ఆధారపడి వేసుకున్న పంట పూర్తిగా ఎండిపోవడం జరిగింది అట్టి పంటను గొర్లు పశువులు మేపడం జరుగుతుంది. కావున రెవిన్యూ మరియు వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి



పరిహాక ప్రాంతాలలో చెరువులను నింపి తద్వారా భూగర్భ జలాల నీటితో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపా నాయక్,దయానంద్, ఎర్రనాయక్,కోటిరెడ్డి,సుభాని, గోపి,వెంకట్ రెడ్డి, విజయ్,రవి, బాలు,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.